# వృద్ధులకు నిలయం... సాయిలింగి ఆలయం...






మానవ జీవిత దశలలో వృద్ధాప్యం చాలా సంక్లిష్టతలను, సమస్యలతో కూడుకున్నది. నేటి యువత ఉపాధి వేటలో నగరాలకు వలస పోతున్నారు. మెరుగైన జీవితం కోసం పల్లెటూరి విడిచి పట్టణానికి వెళ్తుంది. ఫలితంగా వృద్ధులైన తల్లితండ్రులకు చుసే వాళ్ళు లెక ఒంటరిగా మిగిలి మానసిక ఒత్తిడి, సమస్యలు తలెత్తుతున్నాయి.ముసలి శరీరం తనంతట తానుగా సహాయం చేయకపోవడంతో వృద్ధులు ఆశ్రమాలను ఆశ్రయిస్తున్నారు. అటువంటి వృద్ధులకు, అనాథలుకు మానసిక వికలాంగులకు నేను ఉన్న అని భరోసా ఇచ్చి సామాజిక స్పృహతో వృద్ధుల మానసిక, శారీరక, భావోద్వేగ ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు మరియు వృద్ధుల సంరక్షణ, భద్రత , సౌకర్య సేవలు అందించాలనే లక్ష్యంతో శ్రీ దెబ్బడి అశోక్ గారు భారత్ సంచార్ నిగం లిమిటెడ్ లో ఉన్న సహాయ మ్యానేజర్ ఉద్యోగ జీవితాన్ని త్యాగం చేసి సామాజిక అభివృద్ధి లక్ష్యంతో సాయిలింగి గ్రామంలో శ్రీసాయి వృద్ధాశ్రమాన్ని 2007 లో స్థాపించారు.

**ఆశ్రమ నిర్మాణం..**

ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలంలోని సాయిలింగి గ్రామంలో 2007 లో ఐదు ఎకరాల విస్తీర్ణంలో ఆదిలాబాద్ నుండి మహారాష్ట్రలోని మాండ్వికి వెళ్ళె రహదారి ప్రక్కన ప్రకృతి ఒడిలో సహ్యాద్రి కొండలను అనుకొని సువిశాలమైన ప్రదేశంలో శ్రీ షిర్డీసాయి సేవా సొసైటి వ్యవస్థాపకులు దెబ్బడి అశోక్ వృద్ధాశ్రమాన్ని ప్రారంభించారు. సాయిలింగి గ్రామానికి చెందిన రైతు గౌతు నాగోరావు రెండున్నర ఎకరాల విస్తీర్ణం గల భూమి ఆశ్రమ కోసం విరాళం ఇచ్చారు.ఆశ్రమంలో గోశాల, కిచెన్ గార్డెన్, కార్యాలయం గది, పడకగది, వంటగది, భోజనాల గది, స్నానపు గదులు, మరుగుదొడ్లు, విశాలమైన వరండ, ఆశ్రమ భవనం పైన సూర్య శక్తి వినియోగం కోసం సోలార్ ప్లాంట్ మొదలగు ఉన్నాయి.ఆశ్రమంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచే కాకుండా మహారాష్ట్ర లోని యవత్మాల్, నాందేడ్ జిల్లాల నుండి వృద్ధులు, మానసిక వికలాంగులు, అనాధలు మొత్తం 45 మంది ఉంటున్నారు. సాయిలింగి గ్రామంలో తొలి సారిగా వృద్ధాశ్రమం కోసం తొమ్మిది లక్షల నిధులతో భవనం ప్రారంభించారు. అందులో వృద్ధులకు ప్రత్యేకించి ఐదు




గదులు కేటాయించారు. ఒక గదిలో 8 చొప్పున మొత్తం నలభై ఐదు వృద్ధులు, మానసిక వికలాంగులు, అనాధలు ఉంటున్నారు. దాతల సహాయంతో వాళ్ళుకు పడుకోవడానికి మంచాలు,పరుపు, కప్పుకోవడానికి దుప్పట్లు,చూడడానికి టెలివిజన్, ధరించడానికి బట్టలు, సబ్బులు, నునె,చికిత్స కోసం ముందులు, సాధక బాధలు చూడడానికి ఆరుగురు ఉద్యోగస్థులను శ్రీషిర్డీ సాయి సేవా సొసైటి ఆధ్వర్యంలో నియమించి జీతాలు కూడా చెల్లిస్తున్నారు. ఆశ్రమంలో నీటి సౌకర్యం కల్పించి తాగడానికి రెండు మంచినీళ్ళ ఫిల్టర్లు ఏర్పాటు చేశారు. భోజనానికి ప్రత్యేక భోజనశాల అందులో డైనింగ్ టేబుల్, ప్లేట్లు, గ్లాసులు, రుచికరమైన భోజనాలు అందిస్తున్నారు. కాలకృత్యాలకు స్నానపానాదులు, మరుగుదొడ్లను నిర్మించడంతో పాటు వాటిని కూడా నిర్వహించడం ద్వారా అత్యున్నత ప్రమాణాల పరిశుభ్రతను పాటిస్తున్నారు.

**నిర్వహణ బాధ్యత...**

శ్రీషిర్డీ సాయి సేవా సొసైటి వ్యవస్థాపకులు దెబ్బడి అశోక్, వృద్ధాశ్రమాన్ని పూర్తి నిర్వహణ,నిర్మాణ బాధ్యతలను తమ భుజస్కంధాలపై వేసుకొని తన సొంత ఖర్చులతో సాయిలింగి గ్రామస్తులు,దాతల సహాయ సహకారంతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాడు. తమ ఆశ్రమంలో ఉన్న వృద్ధులకు ఎటువంటి ఇబ్బందులూ వచ్చినా సాయిలింగి గ్రామస్థులతో ఆశ్రమంలో ఉన్న సమస్యను పరిష్కరించి అందరి సహాయ సహకారంతో నిర్వాహకులు నూటికి నూరు శాతం నిజాయితీతో చిత్తశుద్ధితో నిస్వార్థంగా కృషి చేస్తూ వృద్ధులకు ఉచిత సేవలు అందిస్తున్నారు. ఆశ్రమంలో ప్రతి పండుగలు, పర్వదినాలు, ప్రముఖుల జయంతి, జాతీయ దినోత్సవాలు ఇతరేతర కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహిస్తున్నారు

**కిచెన్ గార్డెన్...**

ఆశ్రమంలో వృద్ధులకు రోజు వారి ఆహారంలో భాగంగా తాజా కూరగాయలు, ఆకుకూరలు, పండ్ల కొసం ఈ కిచెన్ గార్డెన్ ను ఒకటి న్నర ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేశారు. ఇందులో ఆశ్రమంలో ఉండే పశువుల సేంద్రీయ ఎరువులతో ఆకు కూరలు, కూర గాయాలు, వివిధ రకాల పండ్లు,మామిడి, బొప్పాయి లాంటి మొక్కలను పెంచుతున్నారు. తోటలోకి ఎన్నో రకాల పండ్లు, పూల మొక్కలు. కిచెన్ గార్డెన్ లో నీటి పారకం, తోట లో ఒక మొక్క నుండి మరో మొక్కకు నీళ్ళ పారకానికి కాలువ రూట్ కెనాల్ లా ఏర్పాటు చేశారు.నీరు వాడిన తరువాత మిగిలిన వృథా నీరు కోసం నీటి నిల్వకు ఇంకుడు గుంతలు ఏర్పాటు చేశారు.తోటలో షిర్డీ సాయిబాబా ఆలయం నిర్మించారు. ఈ అందమైన రమణీయమైన ఆహ్లాదకరమైన వాతావరణంలో కొంత సేపు విశ్రాంతి తీసుకోడానికి ఆలయ సమీపంలో సిమెంటు బెంచీలు ఏర్పాటు చేశారు. తోట మధ్యలో పక్షులకు కోసం నీటి తొట్టెలు ఏర్పాటు చేశారు. తోటలో నేల పై ఎక్కడ గడ్డి చెత్త చెదారం లేకుండా చాల శుభ్రతను పాటిస్తూన్నారు.

**గోశాల...**

సాయి లింగి గోశాలలో ప్రస్తుతం మొత్తం పది ఆవులు ఉన్నాయి. ఆశ్రమ నిర్వాహకులు, సేవా సొసైటి సభ్యులు, సహాయం సహకారంతో ఆవులను సంరక్షణ చేయడం,పశువుల నివాసం కోసం విశాలమైన స్థలంలో ఆవాసం, పశుగ్రాసం, నీటి తొట్టి ఏర్పాటు చేశారు.పశువులకు పోషక మైన ఆహారాలు అందించడం వైద్యులుచే పరీక్షించి తదనుగుణంగా చికిత్స అందించడం జరుగుతుంది.



వ్యాసకర్త: రాథోడ్ శ్రావణ్
పూర్వ అధ్యక్షులు, ఉట్నూర్ సాహితీ వేదిక
ఉట్నూర్, ఆదిలాబాద్ జిల్లా, 9491467715

## కాకడల ఆరతి సభకు బయలు దేరిన కల్లూరు ప్రజలు



**వాస్తవ నేస్తం,పోతంగల్ :** హిందూ దేవాదాయల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో చలో వర్ని కార్యక్రమనికి కల్లూరు ప్రజలు తరిలి వెళ్ళారు. హిందూ దేవాలయాను ఏడోమెంట్ నుండి మినహాయింపు ఇవ్వాలని మద్దతుగా శనివారం వర్నిలో జరిగిన బహిరంగ సభకు ప్రతి ఒక హిందువు పాల్గొని విజయవంతం చేయాలనీ 28, 29 బూత్ అధ్యకులు బాలకృష్ణ కిరణ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల సెక్రటరీ డాంబోయ్ మక్కాయ్య, రాజు పటేల్ హిందూ బంధువులు పాల్గొన్నారు.

## సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు విజయవంతం చేయాలి





**వాస్తవ నేస్తం,కూసుమంచి:** ఈనెల 15 వ తేదీన జరిగే సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు విజయవంతం చేయాలి బంజారా సంఘం నాయకులు పిలుపునిచ్చారు. శనివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి సేవాలాల్ జయంతి ఉత్సవాలకు రావలసిందిగా ఆహ్వానించి సేవాలాల్ జయంతి ఉత్సాహాల ఏర్పాట్లపై మంత్రితో చర్చించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గస్థాయి బంజారా నాయకులు, పలు ఉద్యోగ సంఘాలు పాల్గొన్నారు.

## క్రీడల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

**ఎమ్మెల్యే మేఘారెడ్డి.**

**వనపర్తి :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా క్రీడల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని, యువత ఉన్నత చదువులతోపాటు క్రీడలపై కూడా దృష్టి సారించాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. వనపర్తి పట్టణం 22వ వార్డు బాలాజీ నగర్ లో నూతనంగా ఏర్పాటుచేసిన బాక్స్ క్రికెట్ క్రీడా ప్రాంగణాన్ని ఆయన శనివారం ప్రారంభించారు. వనపర్తి జిల్లా కేంద్రంలో ఇంత పెద్ద బాక్స్ క్రికెట్ ప్రాంగణాన్ని ఏర్పాటుచేసి క్రీడా శిక్షణను ఇస్తున్న యువకులు చంద్రకాంత్, సాయికాంత్ భాను ప్రకాష్, గిరీష్ లను ఎమ్మెల్యే అభినందిం చారు. ఆసక్తిగల క్రికెట్ క్రీడాకారులు ఈ క్రీడా ప్రాంగణాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.క్రీడల వలన జాతీయ అంతర్జాతీయ స్థాయిలోను గుర్తింపు పొందవచ్చునని దాంతో జన్మనిచ్చిన తల్లిదండ్రులకు, సొంత గ్రామానికి పేరు ప్రఖ్యాతలు చేకూరుతాయని ఎమ్మెల్యే అన్నారు. బి×యువకులుఉన్నత ఉద్యోగాల కోసం ప్రయత్నిస్తూనే ఇలాంటి స్వయం ఉపాధి కేంద్రాలను ఏర్పాటు చేసుకోవడం వల్ల భవిష్యత్తు బాగుంటుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయాల చైర్మన్ గోవర్ధన్ సాగర్ జిల్లాయూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, వనపర్తి పట్టణ మాజీ మున్సిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, వనపర్తి మండల మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, మాజీ జెడ్పిటిసి గొల్ల వెంకటయ్య, మాజీ కౌన్సిలర్లు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నరసాపురంలో తగ్గిన ఉద్రిక్తత.. కొనసాగుతున్న పోలీసుల పికెటింగ్

**నరసాపురం :** నరసాపురం పట్టణంలో రెండు వర్గాల మధ్య చోటుచేసుకున్న ఘర్షణ తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది. దీనికి సంబంధించి స్థానికులు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం పట్టణం అరుంధతి పేటకు చెందిన ఒక యువకుడు ఈ నెల 6న ద్విచక్రవాహంపై వివాహానికి వెళు తున్నాడు. వెళ్లే మార్గంలో వేరే వర్గానికి చెందిన కొంతమంది యువకులు వాహనాలు అడ్డుగా పెట్టారు. దీంతో అక్కడ వాగ్వివా వాగ్వాదం చోటుచేసుకుంది. వివాహానికి వెళు తున్న యువకుడును వాహనాలు అడ్డు పెట్టిన వర్గం యువకులు తరిమికి వెళ్ళారు.యువకుడు వర్గం ప్రతి ఘటించడం తో ఘర్షణ జరిగింది. పోలీసులు చర్యలు తో వివాదం సద్దు మన్నిగింది.ఈ రోజు తిరిగి మళ్లీ రెండు వర్గాల మధ్య ఘర్షణ నెలకొంది. కర్రలు, ఆయుధాలు, రాళ్లు తో దాడులకు పాల్పడ్డారు.సమాచారం తెలుసుకున్న డీఎస్పీ శ్రీ వేద, ట్రైనీ డీఎస్పీ తో కలసి సంఘటన స్థలానికి చేసుకుని పరిస్థితి నీ అదుపులోకి తీసుకువచ్చారు.రెండు ప్రాంతాల్లో పోలీసు పికిటింగ్ ఏర్పాటు చేశారు.

## తులం బంగారం అడుగుతున్నారు ఎమ్మెల్యే దానం నాగేందర్

**హైదరాబాద్ :** కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ చెక్కులు పంపిణి చేస్తుంటే ప్రజలు తులం బంగారం అడుగుతున్నారని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ఎన్నికలు హామీ మేరకు తులం బంగారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నా. తులం బంగారం విషయం సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకుపోతా, తులం బంగారం వచ్చేలా చేస్తా. నేను ఎప్పుడు ప్రజల పక్షానే ఉంటా. హైడ్రా ప్రజలను ఇబ్బంది పెడితే నేను ప్రజల వైపు ఉన్నాను. 50, 80 గజల్లో పేదలు ఇళ్ళు కట్టుకుంటే వారి ఇబ్బంది పెట్టవద్దని తహసీల్దార్లను కోరుతున్నానని అన్నారు..

# రాజకీయాలకు అతీతంగా అభివృద్ధికి సహకరిస్తాం

**డిప్యూటీ సీఎం భట్టికి కృతజ్ఞతలు తెలిపిన మాదినేని నారాయణ**

**వాస్తవ నేస్తం,బోనకల్:** గోవిందాపురం (ఎల్)గ్రామం నుండి పాతర్లపాడు వరకు నూతనంగా నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్ రోడ్ ను శనివారం మాజీ సర్పంచ్, సీపీఎం సీనియర్ నాయకులు మాదినేని నారాయణ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అంతర్జాతీయ ప్రమాణాలతో పేద విద్యార్థులకు ఉచితంగా విద్య అందించడానికి గోవిందాపురం గ్రామాన్ని ఎంపిక చేయడం చారిత్రాత్మక నిర్ణయం అని అన్నారు. గతంలో గోవిందాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రక్కన నూతన పాఠశాల నిర్మాణనికి కోటి రూపాయల నిధులు మంజూరు అయినప్పటికీ గ్రామంలో కొందరు అభివృద్ధిని అడ్డుకునే దానిలో భాగంగా ఆనాటి ఎమ్మెల్యే భట్టి పై ఒత్తిడి తెచ్చి ఆ నిధులను వెనక్కు మళ్లించారు అని తెలిపారు. శిలాపలకం నిర్మించి శంకుస్థాపన చేసే రోజే ఆగిపోవడం పట్ల మేము భట్టి ని అడగ్గా భవిష్యత్లో ఇంతకంటే పెద్ద స్కూల్ నే మంజూరు చేస్తాం హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవన నిర్మాణం చేయడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు మాదినేని వీరభద్రరావు,ఏడునూతల లక్ష్మణ్ రావు,కారంగుల చంద్రయ్య,జోనలగడ్డ సునీత,తమ్మారపు లక్ష్మణ్,కల్యాణపు శ్రీనివాస్ రావు,కోట కాటయ్య,వల్లంకొండ సురేష్,కళ్యాణపు పెంటు సాహెబ్ బుచ్చయ్య,పొన్నం రాంబాబు,నల్లమోతు వాణి,కమలమ్మ,ఉమ్మినేని రవి,వల్లంకొండ వెంకటేశ్వర్లు, కారంగుల లక్ష్మణ్,పుచ్చకాయల వలరాజు,కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## నిండా ముంచిన నలిలీ విత్తనాలు

**నల్గొండ :** సూర్యాపేట జిల్లాలో నకిలీ వరి విత్తనాలు కొని సాగుచేసిన రైతులు నిలువునా మోసపోయారు. వరి నాట్లు వేసిన రెండు నెలలోపే వరి కంకులు బయటికి వస్తున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు, ప్రభుత్వం తమకు న్యాయం చేయాలని అన్నదాతలు కన్నీటి పర్యంతమయ్యారు. సూర్యాపేట జిల్లా పరిధిలోని చివ్వెంల, పెన్ పహాడ్, సూర్యాపేట, మోతే మాండలాల్లో పెద్ద ఎత్తున రైతులు మోసపోయారు. గ్రామాల్లో తిరిగి దిగుబడి ఎక్కువగా వస్తుందని, నకిలీ వరి విత్తనాలను రైతులకు ప్రైవేట్ కంపెనీల ఏజెంట్లు అంట కట్టినట్లు రైతులు వాపోతున్నారు. మాములుగా నాటు వేసిన 90 రోజుల్లో వరి ఈని, వరి కంకులు బయటికి వస్తాయి.. ఈ నకిలీ విత్తనాల వల్ల 45 రోజుల్లోనే వరి కంకులు బయటికి వచ్చి మొత్తం తాలులుగా మారిపోయిందని కన్నీటి పర్యంతం అవుతున్నరు. తమకు న్యాయం చేయాలని రైతులు వేడుకుంటున్నరు.

## సీఐ భార్యను విచారించిన పోలీసులు

**నల్గొండ :** శాలిగౌరారం మండలం, ఊటుకూరులో ఉద్రిక్తత శుక్రవారం అర్ధరాత్రివరకు ఉద్రిక్తత నెలకింది. అబిడ్స్ లో సీఐ గా పనిచేస్తున్న కుంభం నరసింహకు, అతని తన భార్య సంధ్య కు కొంతకాలంగా కుటుంబ గొడవలు కొనసాగుతున్నాయి. తన బిడ్డను భార్య కిడ్నాప్ చేసిందని సిఐ సరూర్నగర్ పిఎస్ లో భార్యపై కేసు పెట్టాడు. పోలీసులు ఊటుకూరుకు చేరుకొని రెండు గంటలుగా భార్య సంధ్యని విచారించారు. పాప తన వద్ద ఉందని చెప్పి, పోలీసులకు చూపించినప్పటికి తనను వేధిస్తున్నారని భార్య సంధ్య ఆవేదన వ్యక్తం చేస్తోంది. తన భర్త అదనపు కట్నం కోసం వేధిస్తూ.. పిల్లలను దూరం చేస్తున్నాడని భార్య ఆరోపించింది. భార్యాభర్తల వ్యవహారంపై కోర్టులో కేసు నడుస్తుందని తెలిపింది. తన భర్త అబిడ్స్ సిఐ కుంభం నరసింహ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. .

